చెక్‌మేట్

భానుమతీరావ్ రైడో

ఆలితో అబద్ధమాడైనా రిహార్సిల్సుకి వెళ్ళాలనే నాటకాలపిచ్చి కథానాయకుని ఆవస్థ— ఇందలి నీతి ఏమంటే దొరకకుండా అబద్ధం ఆడి ఇల్లాలితో నెగ్గుకురావడం ఓ అద్భుత కళ.

'ప్రోస్ట్'

"అస్సలే టైములేక చస్తూంటే వీడొకడు మధ్యలో" సగం గడ్డం గీసుకుంటూన్న రామం ఒక్క అంగలో వీధి గుమ్మంలోకి వచ్చాడు. కవరుమీద ఫ్రమ్ ఎడ్రస్ చూసి, "సీతా! సీతా!" అని గావుకేక పెట్టాడు.

"అబ్బబ్బ! ఏమిటండీ గోల, వంట అవ్వక కొట్టుకుంటూంటే" చేతిలో గరిటెతోటే వచ్చింది సీత విసుక్కుంటూ. కవరుమీద పేరు చూసి, వికసించిన ముఖంతో వంటింట్లోకి పరుగెత్తింది మాడిపోతున్న కూర కదపడానికి.

ఇదంతా రాజధాని నగరంలోని ఒక ఇంట్లో పొద్దున్నే జరుగుతున్న భాగవతం.

'ఇంతకీ ఏమి రాశారు మీ నాన్నగారు?' అన్నాడు కూరా అన్నం తిన్నాననిపించి, వేడి వేడి పులుసు తింటున్న రామం. గీ పెడ్తున్న గిరిగాడిని వళ్ళో వేసుకుని ఊపుతూనె వడ్డిస్తూ అష్టావధానం చేస్తున్న సీత.

"ఇవాళ సాయంత్రం బెంగుళూరు బస్సులో వెళ్తున్నారట. రైలు దిగి తిన్నగా బస్సుస్టాండుకే వెళ్తున్నానని, మీ రెవరైనా అక్కడికివస్తే బాగుంటుంది అని వ్రాశారు" అని ఒక్క గుక్కలో చెప్పేసి, కొంచెం గొంతుక మార్చి,

"ఏమండీ?" అంది.

సరి! ఎరక్కపోయి అడిగానురా భగవంతుడా అనుకుని, "ఆఁ ఏమిటీ?" అన్నాడు హడావిడిగా పెరుగు కలుపుకుంటూ.

"పోనీ సాయం తంమీరువెళ్ళకూడదూ? నేనే వెడుదునుగాని, ఈ గిరిగాడికి వళ్ళు వెచ్చగా ఉంది. ఆ చలిగాలిలో తీసికెడితే ఎక్కువయిందంటే అవస్థ" అని సహేతుకంగా చెప్తూనే చల్లగా ఆర్డరు పారేసింది సీత.

"అమ్మ బాబోయ్! నాకెక్కడ వీలు" అని ఆటోమాటిక్‌గా అనేసి, చెయ్యి కడిగేసుకుని.

"తలుపేసుకో సీతా! టైమయిపోయింది" అని హడావిడిగా చొక్కా చేతులు మడుచుకుంటూ ఇంకా ఏమి వినాల్సి వస్తుందో అని గబగబ బయటికి నడిచాడు రామం.

అబ్బ! ఈయన ఎప్పుడూ యింతే, ఇంక ఈ గిరిగాడు సరేసరి. సరిగ్గా సమయానికి ఏదో ఒక హడావిడి చేస్తాడు. పోనీ మాట్లాడక ఊరుకుందామంటే ఏం బాగుంటుంది? వెళ్ళినప్పుడూ వెళ్ళడం పడలేదూ, కనీసం తిరిగి వెళ్ళేటప్పుడయినా కనపడకపోతే బాధపడరూ అనుకుంటూ ఆలోచనలో పడింది సీత.

మధ్యాహ్నం రెండయింది.

"ఆంటీ-ఫోను" అని పక్కింటి వాళ్ళ పాప ఒక అరుపు అరిచి పరుగెత్తింది.

"వస్తున్నా" అని, ఎవరయి ఉంటారబ్బా! అని ఆశ్చర్యపడుతూ వెళ్ళింది సీత.

"హలో! ఎవరూ, సీతేనా?"

రామం గొంతు విని ఇంకా ఆశ్చర్యపడింది సీత.

"అవునండీ! నేనే" అంది సంబరంగా.

"ఇదిగో చూడు సీతా! పొద్దున్న ఏదో హడావిడిలో సాయంత్రం మీ నాన్నగార్ని చూడ్డానికి వెళ్ళడం పడదని అన్నాను

వసంతం ఒక విప్లవ జెండా

ఒక రాలిన గింజను మట్టిలో పూడ్చిపెడితే దానికి అంత్యక్రియలు చేసినట్లుకాదు దాని ప్రాణం భూమిని చీల్చుకుని బయటకి వస్తుంది కొమ్మలు రెమ్మలు ధరించి పూస్తుంది, కాస్తుంది రంగుల తుపానులు వీస్తుంది.

రాలే ఆకు భూమిలో ఐక్యమవుతుంది మృతజీవుల శరీరాల ఎరువులో నుంచే నవజీవం రెండాకులు తొడుక్కుని బయటకి వచ్చి బ్రతుకు పండుగులో పాల్గొంటుంది. కొత్తజన్మ అంతా ఒక విప్లవ జెండా!

లోయల ఉయ్యాలల్లో ఊగే పువ్వు గాలుల కెరటాలతో పోరాడుతూనే ఉంటుంది. మట్టిలోనుంచి తప్పించుకుని కొమ్మల్లో చేరాననుకునే పువ్వు మళ్ళీ మట్టిలోకి పోవలసిన దినం నిర్ణయం అయిఉందని ఎరగదు.

ఒక పక్షి నక్షత్రాల్లోకి పరుగిడిపోతూ ఉంటుంది కాంతులు వాంతులు చేసుకుంటూ; ఆయుస్సును ఉషస్సు బుస్సుమని కాటువేస్తూ ఉంటుంది. సర్పం తన తోక తానే తింటుంది; ఏ వస్తువుకు శాశ్వతత్వం వచ్చినా ఆ సర్పం దర్పం కోల్పోతుంది—

అందుకనే ఎప్పుడూ లోకం ఒక కొత్త వసంతం కోసమే నిరీక్షిస్తూ ఉంటుంది!

—గుంటూరు శేషేంద్ర శర్మ

కదూ! పాపం నువ్వు మాత్రం ఒక్కదానివి ఏం వెళ్తావ్? అందులో అస్సలే గిరిగాడికి వంట్లో బాగాలేదుకూడా. అస్సలు సంగతి మా యములాడు సెలవు పెట్టాడులే అందుకని ఓయ్ సీతాదేవి! నువ్వేమీ బెంగ పెట్టుకోకు. నీ తరపున, నా తరపున, గిరిగాడి తరపునా మీ నాన్నగారిని కలుసుకుని మరీ వస్తాను యింటికి సరేనా?" అని హుషారుగా చెప్పేశాడు రామం.

ఒక్కసారిగా మతాబులా వెలిగింది సీత ముఖం. సుముఖంగా ఉన్నప్పుడే చెప్పాలన్నట్లు, "ఏమండీ! పోనీ వెళ్ళేటప్పుడు ఒక్కసారి యింటికి వచ్చి వెళ్ళకూడదూ? పోనీ ఏదైనా స్వీటు చేసి యిస్తే చెల్లాయి, తమ్ముడూ సంబర పడ్తారు" అని నసిగింది.

"అమ్మబాబోయ్! ఇంటికి వచ్చి వెళ్ళడమంటే మాటలా? ఇంపాసిబుల్! ఓకే, సీతా! ఇంటికి వచ్చేటప్పటికి ఆలస్యం అవుతే ఖంగారు పడతావని, ఫోను చేశాను. లేకపోతే, వచ్చేక సర్‌ప్రయిజ్ చేద్దామనుకున్నాను" అన్న రామానికి, ఎక్కడికక్కడే సంబరపడే సీత.

"సరేలెండి. గిరిగాడికి వళ్ళు బాగు లేదని. లేకపోతే నేను కూడా వచ్చేదాన్నని చెప్పండేం?" అంది.

"సరే! అదికూడా వేరే నాకు చెప్పాలా? నీ కెందుకూ? అన్నీ వచ్చాక పూసగుచ్చు తాగా! సరే, యింక ఫోను పెట్టేస్తాను" అని పెట్టేశాడు రామం.

"ఎవరండీ? ఫోను—మీవారేనా?" చేతులు తుడుచుకుంటూ వచ్చిన జానకమ్మ వాకబు చేసింది.

"అవునండీ, మా నాన్నగారు తిరిగి ఈ రోజు బెంగుళూరు వెడుతున్నారు: ఇంటికి రావడానికి టైము చాలదని, బస్సు స్టాండుకి వచ్చి కలుసుకోమని వ్రాశారు. గిరికేమో జ్వరం. చలిగాలిలో తీసుకొని వెళ్ళడమెందుకని, ఆయన్ని వెళ్ళమంటే వీలవదన్నారు పొద్దున్న. ఇప్పుడేమో వెళ్తానని ఫోను చేసేరు. పోనీ ఇంటికి వచ్చి వెళ్తారేమో, ఏదైనా స్వీట్ చేసి యిద్దామని అనుకున్నాను. వీలవదట" అంది నిరుత్సాహంగా సీత.

"అయ్యో దాందేముంది? మా బాబు అయినా తీసికెళ్ళి యిస్తాడు. కిందటిమారు వచ్చినప్పుడు మీ నాన్నగారిని చూశాడుగా, అయినా మీ వారు ఎలాగూ ఉంటారాయి" అన్న జానకమ్మ మాటలు పూర్తవకుండానే,

"అయితే గిరి నిద్రపోతున్నప్పుడే గబగబా చేసేస్తాను. చాలా థేంక్సండీ" అంటూ పరిగెత్తింది సీత.

రాత్రి పదకొండుకి చలికి ముడుచుకుని కూర్చున్న సీత, డోర్ బెల్ మోగితే బద్ధకంగా లేచింది. తలుపు తియ్యగానే, రామం "ఏమిటీ? ఇంకా నిద్రపోలే! అదంతా నాన్నగారి కబుర్లు వినాలనే? అదేం కుదరదు. చచ్చే ఆకలిగా ఉంది. వడ్డించెయ్యి. ఒక్కనిముషంలో వచ్చేస్తా కాళ్ళు, చేతులూ కడుక్కుని" అని హుషారుగా



విజిల్ వేసుకుంటూ బాత్ రూమ్‌లోకి వెళ్ళి పోయాడు.

వడ్డించిన కంచంలో అన్నాన్ని ఆతృతగా కలుపుతూ,

"ఊఁ, గిరికెలా ఉంది? నిద్రపోతున్నాడా? అబ్బ! బయట ఏం చలిగా ఉందని! నువ్వు వాడిని తీసికొని వెళ్ళకపోడమే మంచిదయింది. మీ నాన్నగారుకూడా అదే అన్నారు. గిరికెలా ఉన్నది వెంటనే వ్రాయమన్నారు" అన్నాడు రామం.

రెండు చేతుల్లోనూ ముఖం పెట్టుకుని తీరికగా వింటోంది సీత. కొంచెం ఆకలి తీరిన రామం,

"ఆఁ, ఇంతకీ మీ నాన్నగారు వెళ్ళిన మీటింగ్ బాగానే అయిందిట. నిన్ను, గిరిని చూడడం పడలేదని అనుకున్నారు. ఈ మాటు పండక్కి మనందర్ని తప్పక రమ్మన్నారు. ఆఁ, ఇదేమిటి? స్వీట్ ఏదో చేసినట్లున్నావే!" అన్నాడు రామం.

"మరే! నాన్నగారికి యిస్తారని"

"అదేమిటి? ఇంటికి రాలేనని చెప్పానుగా ఫోన్‌లో!" ఆశ్చర్యపోతూ అడిగాడు రామం.

"చెప్పారులెండి. జానకమ్మగారు వాళ్ళ బాబుతో పంపుదామంటేను."

"ఏమిటీ! ఇంతకీ బాబు తీసికెళ్ళాడా?"

"ఆఁ మరే. అప్పటికి తమరు అక్కడ లేరుటగా. అయినా నాన్నగారిని గుర్తుపట్టి యిచ్చి వచ్చాడులెండి పాపం."

"ఆహాఁ, అదా! సరిగ్గా నేను బయలుదేరాను. కాని, దారిలో ఆ చలంగాడు కనబడి కబుర్లు మొదలుపెట్టాడు. వాడి సంగతి తెల్సుగా. వట్టి జిడ్డు. పడితే వదలడు. అయినా తొందరగానే వదుల్చుకుని వెళ్ళాను. అప్పటికే బాబు వచ్చి వెళ్ళి వుంటాడు. అయినా అదేమిటి? మీ నాన్నగారైనా చెప్పొచ్చుగా?" అన్నాడు కాస్త నిష్ఠుర స్వరంతో.

"చాల్లెండి. మీ ప్రయోజకత్వానికి ఆయన మీద కూడా ఎందుకు నిష్ఠూరాలు?" ఖయ్యిమంది సీత.

"బాగుంది. చచ్చిచెడి చలిలో పడి వెడితే, కాస్తయినా గుర్తింపు ఉంటేగా!"

"మరే మరే! మా గుర్తింపు ఎందుకూ? మీ నాటకాలవాళ్ళు గుర్తిస్తే చాలదూ!"

"మధ్యలో వాళ్ళ గోల ఎందుకు? పాపం. వెళ్ళి సాయం చేయకపోగా" స్వీటు తినబోతున్న రామం, సీత ముఖం చూసి ఆగిపోయాడు. ఎర్రగా కందిన ముఖంతో రెప్ప వెయ్యకుండా చూస్తోంది.

"అదేమిటి! ఏమయింది?" అన్నాడు.

"ఏమయిందా? చేసింది చాలక అడ్డంగా కోస్తుంటే ఏమవుతుంది?"

"కోస్తున్నానా?" పరమాశ్చర్యంగా అడిగేడు రామం.

"చాల్లెండి. ఇంక ఆ నటన. వాళ్ళ బాబు వచ్చి, మీరు రాలేదంటే నాకేమీ తోచలేదు. జానకమ్మగారు గిరిని చూసుకుంటాను అన్నారు. సరేలెమ్మని వాళ్ళ బాబుని తీసికొని వెళ్ళి! నాన్నగారిని చూసి వచ్చాను. అయినా చెప్పవచ్చుగా - "నిన్న ఎరక్కపోయి మాట యిచ్చాను. ఆ నాటకాల రిహార్సల్సు ఒక్కరోజైనా మానలేను - అని. పైగా వెధవ కోతలు కూడాను. వినలేక ఛస్తున్నాను." అని విసుక్కుంటూన్న సీతని విస్తుపోయి చూస్తున్నాడు, సగం కొరికిన స్వీట్‌ని తినడం మరిచిపోయిన రామం. ★

నవలాయుగంలో ధ్రువతారలు

వాసిరెడ్డి సీతాదేవి

మట్టి మనిషి	16.00
రాబందులూ-రామచిలుకలూ	9.00
అడవి మల్లె	7.50
మృగతృష్ణ	6.00
తిరస్కృతి	8.00
తొణికిన స్వప్నం	7.00
మారిపోయిన మనిషి	6.00
మిసెస్ కైలాసం	5.00
సమత	9.00
మంచివాడు	5.00

డి. కామేశ్వరి

ఇది జీవితం	6.00
అరుణ	9.00
విధివంచితలు	7.50
కొత్తనీరు	7.50
తల్లిమనసు	5.00
కన్నీటికి విలువెంత!	6.00
తిరిగి దొరికిన జీవితం	6.00
పడగనీడ	6.00
శిక్ష	4.50
పరాజితులు	6.00
అతకని బతుకులు	6.00
వివాహ బంధాలు	6.00
చీకటి తొలిగిన రాత్రి	6.00

తోటకూర ఆశాలత

ఆరణి పారాణి	6.00
స్పందన	6.00
ఈర సంఘం చెక్కిన శిల్పాలు	6.00
పచ్చని కలశంలో వెచ్చని కన్నీళ్లు	6.00
నీడల చాటునిజం	6.00
సంఘర్షణ .. తురగాజానకీ రాణి	6.00
వీడిన మబ్బులు .. తమిరిశజానకి	6.00
అందానికి సమాధి " "	6.00
మూగమనసులు " "	6.00
వేణుగానంలో మనోరవళి .. ఎమ్. హేమలత	7.00
జీవన వీణ .. కె. పద్మావతి	6.00
అనూరాధ .. నెప్పల్లి రాధ	6.00

25/- M.O. చేసిన పోస్టేజీ ఫ్రీ! అరుణా పబ్లిషింగ్ హౌస్ ఏలూరు రోడ్ విజయవాడ-2

ఆమెకి చాలా బెంగగా ఉంది. కోపం, దుఃఖం, చిరాకూ ముంచు కొస్తున్నాయి. కొంప ఘులిగి పోతోంది రమ్మని క్లబ్ సెక్రటరీ ఫోను—తెల్లారకుండా.

బాబుకి ఎంత జ్వరం!

పైగా తివాసీమీద జారిపడ్డం.

ఈ వెధవ కొంపలో కరెంటు ఎప్పుడూ ఉండదు.

పార్టీ అయేసరికి రాత్రి పన్నెండు దాటింది. తలనిండా విస్కీ నిండినట్టుంది!

ఇం కెలాగ?

కిటికీలకి అంటుకున్న నీలపు మబ్బు ముక్కల్లా వేలాడుతున్నాయి తెరలు. నీలంగా కొద్దిగా గాలికి కదుల్తున్నాయి. తెరని చేత్తో తొలిగించి కిటికీలోంచి కిందికి తొంగి చూసిందామె. కింద తోట శీతాకాలపు ఉదయం ఎండలో ఒళ్ళు వెచ్చ చేసుకుంటోంది. తెరని సవరిస్తున్న ఆమె తెల్లని చేతివేళ్ల మబ్బులో మెరుస్తున్న చిన్న మెరుపు తీగల్లా ఉన్నాయి. చేతి వేళ్ళేకాదు, రావుగారి భార్య ఒళ్ళంతా తెల్లగా వుంటుంది. చేతి వేళ్ళేం ఖర్మ. ఆమే ఒక లావుపాటి మెరుపు. అందులో ఆ గది రావుగారి. పడక గది. ఆయనకి నీలం రంగంటే యిష్టం. అంచేత కిటికీ తెరలు నీలంగా ఉంటాయి. డన్‌లప్ పరుపులమీద దుప్పట్లు చక్కగా మడత నలగని నీలంవి. గోడలకి అందమైన నీలం రంగు మెరుస్తూంటుంది. ఇన్ని కారణాల వల్ల ఆ చిన్న నీలాకాశంలో రా.భా. కదుల్తున్న మెరుపు.

ఎందుకు కదుల్తున్నట్టు?

(ఆమెకు ఎక్కువ కూచోడం యిష్టం లేకా?)

చిరాగ్గా ఉంది గనక. మనసు బాగో లేదు. అంటే చిరాకంటే చిరాకూ కాదు. ఆమె గుండెనిండా బెంగ రావుగారి విస్కీలో అయిసు ముక్కల్లా తేలుతోంది.

అలంకరణ బల్ల ముందు కూచుందామె. ఎదురుగా అద్దంలో తెల్లగా కనిపించిందామె. పంటితో కింది పెదవి సున్నితంగా నొక్కుకుంటూ తన వేపు చూసుకుంది. రా. భా. అంత అంతు తెలీని విచారంలో కూడా ఆమె కళ్ళు మెరిశాయి. అరచేత్తో సున్నితంగా బుగ్గలు స్పృశించిందామె. వెచ్చగా, కొంచెం బరువుగా అనిపించేయి. ఎంత? నలభై దాటుతున్నాయి—అయితేనేం తన డేట్ ఆఫ్ బర్త్ కాయితం చూపిస్తే గాని ఎవరూ నమ్మరు. నమ్మినా వెంటనే మర్చిపోతారు. "లక్ష్మీ కళ ఉట్టిపడుతోం" దని ఎవరూ అనరు బహుశా. ఆమె కనుబొమలు తీర్చి దిద్దినట్టుంటాయి. అవి పెన్సిల్‌తో తీర్చి దిద్దింది గనక. రంగు పూసుకోడంవల్ల ఎర్రగా, నిండుగా ఉంటాయి పెదాలు. గోళ్లూ అంతే లేత గులాబీ రంగులో. రా. భా. ది ఖరీదైన సౌందర్యం. భారంగా నిట్టూర్చిందామె. దాంతో ఆమెకి విన్న సాయంత్రం పార్టీ జ్ఞాపకం వచ్చింది. శంకర్‌లాల్ భార్య చాలా మిశ్చివస్....లాల్ ఎదురుగా అతని మాటలన్నీ అప్పగించింది. తన ఎదురుగా కూచుని బాసుందీ తాగుతుంటే చప్పగా ఉంటుందిట. రసగుల్లా రబ్బరు చప్పరిస్తున్నట్టుంటుందిట.... ఎంత సిగ్గనిపించింది. (ఆ లాల్‌కి మరీ సిగ్గులేదు. తన అరచెయ్యి ముద్దు పెట్టుకున్నాడు!!)

హఠాత్తుగా తల భారంగా ఉన్నట్లు గుర్తొచ్చింది. ఏవిటో దిగులు. దీనికితోడు తల భారం. బాబు పాపం తివాసీమీద జారిపడ్డాడు. ప్చ!! సెక్రటరీ ఫోను. ప్చ!! లాల్ విన్నాడా? నా కోసం నా కోసం అంటూ రెండు పెగ్గులు గొంతులోపోశాడు. ఇంటి కొచ్చేసరికి పన్నెండు దాటింది. ఇంట్లో కటిక చీకటి. కరెంటు తగలడిపోయింది—రాత్రి చీకట్లో ఆడుకుంటూ బాబు తివాసీమీద జారిపడ్డాట్ట. కాలు బెణికింది. ఉదయం కాన్వెంటులో వర్షంలో తడిశాడు. (ఇంచుమించు చొక్కా అంతా తడిసిపోయింది!!) .....కాలు బెణికింది. ఒళ్ళు వెచ్చబడింది. అలసి అలసి ఇంటికొస్తే ఇంట్లో ఇదీ. ఏం చెయ్యాలో తోచలేదు. ఆలోచన తెగకముందే ఆమె నిద్రపోయింది రాత్రి. ఉదయానికింకా కరెంటు రాలేదు.

బాబుకి టెంపరేచరు చూడాలి. రా.భా. మెట్లు దిగి కింది గదిలోకి వెళ్ళింది. బాబు మంచంమీద పడుకుని ఉన్నాడు. తలకి మఫ్లర్. దానిమ్మ పువ్వు రంగు స్వెట్టరు. తివాసీ అంత రగ్గు. బాబుని చూడగానే రా.భా.కి దుఃఖం పొంగుకొచ్చింది. తివాసీ మీద పడ్డం అంటే మాటలా? పైగా వర్షంలో తడవడం. నుదురు నులి వెచ్చగా ఉంది. కళ్ళు తెరిచి చూసేడు బాబు. "ఉక్కపోస్తోంది మమ్మీ" థర్మామీటర్ నోట్లో పెట్టి, తల రొమ్ము మీద పెట్టుకుని, చిరుచెమటతో తడిసిన బాబు ముంగురులు సవరించిందామె. పాదరసం తొంభై తొమ్మిది దగ్గరఆగిపోయింది.99!! అడ్డవైన అలగా జనంతోనూ ఆటలాడి వర్షంలో తడిస్తే ఉండదూ? అందుకనిసున్నితంగాఇంగ్లీషులో మందలించిందామె. బాబు ఎప్పుడూ రబ్బరు బంతిలా ఎగురుతూంటాడు. "నాకు జ్వరంలేదు మమ్మీ—లెట్ మీ ప్లే" తలుపులన్నీ మూసి ఉన్నాయి. రా.భా. ఫోన్ చేసింది. రాత్రికిగాని కరెంటు రాదుట. (ఇంగ్లీషులో అడిగినా, తెలుగులో ప్రాధేయపడినా) ఆమె చేతిలో ఫోను దరిదాపు చచ్చిపోయింది. ఆమె భాష విన్న అవతలివాడు పూర్తిగా చచ్చిపోయాడు.

నిస్సహాయత, కోపం, చిరాకూ. ఒక్క జనరేటరేనా లేకపోతే కొంపలో బతకడం కష్టం!! ఆయనకేం, హాయిగా ఏ.సీ. గదిలో చుట్ట కాల్చుకుంటూంటారు. బాబు మమ్మీ వీపునానుకుని కూచున్నాడు. బాబు చాలా మిశ్చివస్ కిడ్. మొన్న సాయంకాలం షాపింగ్‌కి వెళ్తుంటే ఎంత అల్లరి చేశాడు. అప్పుడే వర్షం వెలిసింది. కారు వేగంగా తోలమంటాడు. నీళ్ళు రోడ్డు మీద నడిచేవాళ్ళ మీద చిందుతుంటే వాడికెంతో సరదా. ప్రేమగా తల నిమిరింది రా. భా.

పదిన్నర దాటుతోంది. స్నానం చేసి క్లబ్బుకి వెళ్ళక తప్పదు. ప్చ్. ఇంటి వెనక భాగం నుంచి కర్ర విరుస్తున్న శబ్దం వినిపిస్తోంది.

"పోలమ్మా"

గుమ్మం దగ్గర చేతులు కొంగుతో తుడుచుకుంటూ ప్రత్యక్షమైంది పోలమ్మ. దాన్ని చూడగానే రా. భా.కి రక్తపు పోటు ఎక్కువైంది. బాబు జ్వరంతో ఒళ్ళు తెలీకుండా పడుంటే ఈ ఇడియట్ దొడ్లో ఏం చేస్తున్నట్టు? విశ్వాసం లేని జాతి.

"పుల్ల విరుసుకుంటుండా నమ్మగారూ" ఎందుకూ? దాన్ని తగలెయ్యడానికా, వచ్చి బాబు పక్కనే కూచుని మెల్లగా విసరమని ఆజ్ఞాపించిందామె. (ఛీ. ఈ కొంపలో తన కొడుకుని చూసే దిక్కు కూడా లేదు.ప్చ్.)

"ఆడికి ఒప్పజెప్పి ఒస్తా నండమ్మగారూ" పన్నెండేళ్ళ కొడుక్కి పని అప్పగించి. జాగ్రత్తగా తివాసీమీద కూచుని విసరడం ప్రారంభించింది పోలమ్మ.

స్నానాల గదిలోకి అడుగు పెడుతూండగా గుర్తు వచ్చింది రా. భా.కి. క్లబ్‌కి ఎలా వెళుతుంది? కారు రావుగారి ఆఫీసులో ఉంది. వెంటనే ఆమె మొహం చేతి గోళ్ళలా ఎర్రబడింది. చేతిలో పచ్చటి కొత్త షేంపూ సీసా విసిరి గోడకేసి కొట్టిందామె. కళ్ళలో నీళ్ళు తిరిగేయి.... అరగంట తరవాత స్నానం ముగించి కసిగా, పక్క దుప్పటీ అంత తువాలుతో తల తుడుచుకుంటూ బయటి కొచ్చిందామె. తల నొప్పి తగ్గలేదు. బాబునికూడా పార్టీకి తీసికెళ్ళినా బావుండేది. పడేవాడుకాదు. గడియారం ఎక్కడో చెవులకింపుగా పద కొండు గంటలు కొట్టింది. హడావుడిగా డ్రస్సింగ్ రూంలోకి పరిగెత్తిందామె. కారులేదు. ఇంకెప్పుడు వెళ్ళడం?